వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 08 మార్చి 2023

## రైతు కుటుంబాలపై విచారణ



**దువ్వూరు, మార్చి 7, ప్రభాతవార్త:**

గత సంవత్సరం మే, ఆగస్టు నెలల్లో మండల పరిధిలోని రెండు గ్రామాల్లో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రెండు రైతు కుటుంబాల ఆర్థిక స్థితి గతు లపై మంగళవారం జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు విచారణ జరిపారు. పెద్ద భాకరాపురం గ్రామంలోని గనిరెడ్డి కొండా రెడ్డి, ఎడమడక గ్రామం లోని అక్కుశెట్టి భైరవుడు వ్యవసాయం చేస్తూ అపఉప్పుల బాధతో ఆత్మహత్య చేసు కున్నట్లు అప్పట్లో ఫిర్యాదు చేశారు. దీనిపై డివిజనల్ స్థాయి కమిటీలో భాగంగా ఆర్డీవో రెండు కుటుంబాల రైతుల ఇళ్లకు వెళ్లి వ్యవ సాయంలో ఎంత నష్టం వచ్చింది, బాకీ ఎంత అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున ఆత్మ హత్య చేసుకున్న వారి కుటుంబ సభ్యు లకు నష్టపరిహారం అందిం చే అవకాశం ఉందని దీనిపై అధికారులు విచారణ జరిపారు. ఆర్డీవో విచారణ అనంతరం నివేదికను జిల్లా కలెక్టరుకు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో మండల తహసీల్దార్ రమాకుమారి, వ్యవసా యా ధికారి అమర్ నాథ్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



**రాయచోటి.మార్చి07 ప్రభాతవార్త**

రాయచోటి కలెక్టర్ ఆఫీస్ ప్రక్కన నిర్మాణ దశలో ఉన్న రాయచోటి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీస్‌ను మరియు తిరుపతి నాయుడు కాలనీ వద్ద నిర్మాణ దశలో ఉన్న రాయచోటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు మంగళవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులులో ఎటువంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. వారి వెంట రాయచోటి అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్ రఫీ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# టిడిపిలోనే మైనార్టీ, ఎస్సీ, ఎస్టీల సముచిత స్థానం

### మైనార్టీ సోదరుల సమావేశంలో నారాలోకేష్

**పీలేరు, మార్చి 7 ప్రభాతవార్త :**





తెదేపా కి మైనారిటీ సోదరులే మొదటి నుంచి పట్టకొమ్మలని ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలు పార్టీకి నాలుగు స్తంభాలు లాంటివారని పీలేరు నియోజకవర్గ మైనారిటీ సోదరుల సమావేశం మంగళవారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా 37వ రోజు పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలం ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న విడిది కేంద్రంలో ఆయన మైనారిటీలతో సమావేశమై తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు చేదోడు అందించడంతోనే పార్టీ ముందుకు వెళుతుందని ఆయన గుర్తు చేశారు. వారి సేవలను గుర్తించి తెదేపా ప్రభుత్వ పరిపాలనలో సీఎంగా పనిచేసిన నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయడులు సైతం ఎస్సీల కోసం ఎస్సీ కార్పోరేషన్ల ద్వారా వివిధ రకాల రుణాలు మంజూరు చేసి భూమి లేని నిరుపేదలకు భూములు కూడా పంపిణీ చేయడం జరిగిందని అలాగే బీసీల కోసం కార్పోరేషన్ ద్వారా రైతులకు పనిముట్లు బీసీ సోదరులకు అనేక రకాల సబ్సిడీలతో పాటు సబ్సిడీ రుణాలను పంపిణీ చేశామని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఎస్టీ సోదరులకు సైతం గూడు లేని నిరుపేదలను గుర్తించి గూడు కల్పించడమే కాకుండా వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించి కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేశామని ఆయన గుర్తుచేశారు. మైనారిటీ సోదరులకు అనేక పథకాలులో భాగంగా షాదీఖానాలకు డబ్బులు ఇవ్వడమే కాకుండా మౌలాలకు జీతాలు, కరబసానుల అభివద్దిలతో పాటు మైనారిటీ కార్పోరేషన్‌ల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించామని ఆయన తెలిపారు. ముస్లీం మైనారిటీలకు అభివద్దికి పెద్ద పీఠ వేసే బాధ్యత నాదే- రాబోయే కాలంలో పార్టీ అధికారంలోకి రాగానే ముస్లీం మైనారిటీల మిలాఖత్ తో పాటు వారికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తానని అందుకు నేనే బాద్యత తీసుకుంటానని లోకేష్ అన్నారు. ఈసమావేశంలో ముస్లీం మతపెద్దలు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లీం మైనారిటీలకు వారి సంక్షేమానికి ఎలాంటి సహాయ సహకారాలు అందించబోతున్నారని ప్రశ్నించగా దానికి లోకేష్ జవాబిస్తూ గతంలో మౌజాన్, ఇమామ్‌లకు వేతనాలు ఇచ్చామని, హజ్ యాత్రీకులకు సబ్సిడీ కల్పించి సహాయ సహకారాలు అందించామని కొత్తగా అధికారంలోకి వచ్చిన వైకాపా లు మైనారిటీలకు ఏం చేశారో వారు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. తెదేపా పాలిచ్చే ఆవుతో పోలుస్తూ వైఎస్సార్ పార్టీని దున్నపోతుతో పోల్చినట్లు పలువురు తెలుపుతున్నారన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా ఇస్లామిక్ బ్యాంకు ద్వారా రణ సదుపాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మైనారిటీల అభివద్దికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలలో భాగంగా నారాలోకేష్ పాదయాత్రలో విజయవాడ తెదేపా నేత వంగవీటి రాథ పాల్గొనడంతో పలువురు చర్చించుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన పాదయాత్రలో పాల్గొనడంతో పార్టీలో మరింత ఉత్సాహంగా పలువురు నేతలు పార్టీలో చేరేందుకు సిద్దమవుతున్నట్లు ఆయన తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో పీలేరు మండలంలో బీసీలతో సమావేశం, కలికిరిలో మైనారిటీలతో సమావేశం, వాల్మీకిపురంలో ఎస్టీలు,రైతులతలో సమావేశం కావడం పార్టీకి శుభ సూచకం అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమాలలో పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు వంగవీటి రాధ, పుంగనూరు పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తో పాటు నియోజకవర్గంలోని పలువురు రైతులు మైనారిటీ సోదరులతో పాటు జిల్లా యువనేత హనీఫ్, నిజాముద్దీన్‌లతో పాటు పలువురు మైనారిటీ నాయకులు

## అడుగు అడుగున అదే అభిమానం : యం.వి.కి పెరుగుతన్న ఆదరణ



**కడప, మార్చి 7 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో యం.వి రామచంద్రారెడ్డికి రోజురోజుకు మద్దతు పెరుగుతోంది.. అపుస్మా నేతగా 36 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో బరిలో దిగిన ఎం.వి రామచంద్రారెడ్డికి బడి బడిలోన ఉపాధ్యాయ వర్గం స్వాగతం పలుకు తోంది. **యం.వి** ప్రచారానికి వస్తున్నారని తెలియగానే ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయ వర్గాలు ఎం.వికి దన్నుగా నిలుస్తున్నాయి. పల్లె పట్నం తేడా లేకుండా ఉపాధ్యాయ వర్గాలలో యామ.వి రామచంద్రారెడ్డి గెలుపు తథ్యం అంటూ స్వచ్ఛందంగా ఉపాధ్యాయులు ఎం.వికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.. ఇన్నాళ్లు ఉద్యమ నాయకుల ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలయాపన తప్ప తమ సమస్యల పరిష్కారం కాదన్న చేదు నిజాన్ని గ్రహించిన ఉపాధ్యాయ లోకం మొత్తం భావిస్తోంది.. ఇన్నాళ్లు సంఘాల ముసుగులో కొందరు నేతలు చేసిన ఆర్భాటపు ప్రకటనలతో విసుగు చెందిన ఉపాధ్యాయ వర్గాలు **యం.వి** వైపు మరలడానికి కారణం అవుతున్నాయి.. కరోనా కాలంలోనూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య హక్కుల పైన చేసిన పోరాట ఫలితాలు **యం.వి** విజయానికి బాటలు వేస్తున్నాయి.. యంవి రామచంద్రారెడ్డి లాంటి పోరాట పటిమ నిగర్వి కార్యదీక్షపరుడు అయిన **యం.వి** వైపే మొగ్గుచూపడం తమ భవితకు తామే బాటలు వేసుకున్నట్లు ఉపాధ్యా య వర్గం భావిస్తోంది.. దీంతో యం.వి రామచంద్రారెడ్డి విజయం ఎన్నికల ముందే ఖరారు అయినట్లుగా అత్యంత సన్నిహితుల సమాచారం. నిన్న మొన్నటి వరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రెండు మూడు యూనియన్లుగా ఉన్నప్పటికీ ఎంవి రామచంద్రారెడ్డి కోసం యూనియన్లకు అతీతంగా వ్యక్తిగత అజెండాలను పక్కనపెట్టి తమ ప్రతినిధి అని యం.వి రామచంద్రారెడ్డి విజయానికి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రైవేటు ఉపాధ్యాయులు కార్యరంగంలో చురుకుగా కదులుతున్నారు.. ఇప్పటికే అనుస్యంగా 36 సంఘాల పైన ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో రామచంద్రారెడ్డి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఎవరికి అందనంత దూరంలో టాప్ గేర్‌లో విజయానికి దగ్గరవుతూ దూసుకుపోతున్నారు.. ప్రచారంలో ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయుల మద్దతు చూస్తుంటే యం.వి. రామచంద్ర రెడ్డి గెలుపు ఖాయం అన్నటువంటి సంకేతాలు ఉపాధ్యాయ వర్గాలలో వినిపిస్తున్నాయి. ఎన్నికల తేదీ దగ్గర పడే కొద్ది ఎంవి రామచంద్రారెడ్డి శిబిరంలో విజయం ధీమా పెరుగుతూ పోతోంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

-స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి

-ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గిరీష పిఎస్



**రాయచోటి.మార్చి07 ప్రభాతవార్త**

ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అనుసరించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గిరష పిఎస్ ఎన్నికల జిల్లా నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలి ఎన్నికలకు సంబందించి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులతో సిద్దంగా ఉంచాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. చెక్‌లిస్ట్ ఆధారంగా అన్ని పనులను సకాలంలో పూర్తి చేసేలా పంచాయతీ రాజ్ ఇంజనీర్‌లతో సమన్వయం అయ్యేలా ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ రాజ్ ఎస్ఈను ఆదేశించారు. ఎలాంటి చిన్న పొరపాటు లేకుండా ఎన్నికలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 ఇవ్వాలని సూచించారు. రేపటి ఉదయం కల్లా అన్ని డివిజన్‌లకు మెటీరియల్ చేరుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ఎంసిసి, వెబ్ కాస్టింగ్ తదితర వాటిపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలుసూచనలు ఇచ్చారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్‌వో సత్యనారాయణ, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమయిన మల్లూరమ్మ జాతర



**చిన్నమండెం.మార్చి07 ప్రభాతవార్త**

మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలోని మాండవ్య నదీ ఒడ్డున వెలసిన శ్రీశ్రీశ్రీ మల్లూరమ్మ తల్లి జాతర మహోత్సవం సోమవారం రాత్రి నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయింది. ఈ సందర్భంగా అమ్మవారి పుట్టినిల్లు అయిన తిమ్మారెడ్డిపల్లి నుంచి మల్లూరమ్మను పల్లకిలో ఊరేగిస్తూ అత్యంత భక్తితో పూజలు చేస్తూ గ్రామస్థులు అమ్మవారిని ఆలయంలో కొలువు తీర్చారు. అనంతరం మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున బోనాలు తీసుకొచ్చి అమ్మవారికి సాంప్రదాయంగా సిద్దల బోనాలు సమర్పించారు. రెండు రోజులు పాటు జరిగే జాతరకు వచ్చేటువంటి భక్తులకు మోడెం చిన్నప్ప చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచిత అన్నదానం కార్యక్రమం రాష్ట్ర తొగట వీర క్షత్రియ అద్యక్షుడు ప్రముఖ పారిశ్రామికవేత్త వీరాంజనేయ ప్రసాద్ నిర్వహించారు. డిఎస్పీ శ్రీధర్ ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఎమ్మెలీ పోలింగు ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు పాత్ర కీలకం

### ఎన్నికల నియమావళి అమలును నిశితంగా పరిశీలించారు.
### అతిక్రమణలు జరిగితే నివేదికలు ఇవ్వాలి
### శాసన మండలి ఎన్నికల పరిశీలకులు ఒక రోజు శిక్షణ
### ఆర్డీఓ ధర్మచంద్రారెడ్డి



**కడప, మార్చి 7 ప్రభాతవార్త :**

శాసన మండలి ఎన్నికలలో పోలింగు నియమావళి అమలులో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి పి.ధర్మచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సభా భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించడానికి నియమించిన 196 మంది సూక్ష్మ పరిశీలకులకు(మైక్రో అబ్జర్వర్డ్) ఆర్డీఓ అధ్యక్షతన ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 13వ తేదీన జరుగనున్న పట్టబద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ నేపథ్యంలో 38 ఎమ్మెల్సీ టీచర్ పోలింగ్ కేంద్రాలు, 93 పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిపేందుకు కలెక్టర్ విజయ్‌రామ రాజు ఆదేశాల మేరకు మైక్రో అబ్జర్వర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. పోలింగు రోజు ఎన్నికలలో ప్రత్యక్ష్యంగా అబ్జర్వర్ తరఫున సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరుగుతోందా లేదా ఎన్నికల సంఘం నియమావళిని ఎవరైనా అతిక్రమిస్తున్నారా అన్న అంశాలను నిశితంగా పరిశీలించాలన్నారు. ఇందుకు ఎన్నికల సాధారణ పరిశీలకుల సూచనలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పోలింగు ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితరాలను సూక్ష్మంగా పరిశీలించాలని సూచించారు. ఎవరైనా నియమావళిని అతిక్రమిస్తే ఉన్నతాధికారుల దృష్టికి, సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వం వహించిన అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ఆయా అంశాలకు సంబంధించి ఏయే ఫార్మేట్లలో నివేదికలు ఇవ్వాలన్న విషయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలలో సూక్ష్మ పరిశీలకులు వెలిబుచ్చిన సందేహాలకు ఆర్డీఓ తగు పరిష్కారాలను సూచించారు. అదేవిధంగా ఎలక్షన్ ప్రక్రియలో పాల్గొన్న సిబ్బందికి ఓటరు అయినట్లయితే వారికి ప్రత్యేకంగా ఎన్నికల విధులు నుండి మినహాయింపు ఇవ్వబడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి దీప్తి, సూక్ష్మ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు టిడిపి పార్టీ పెద్దపీఠ

### జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్



**కలికిరి, మార్చి 7 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ముస్లిం మైనార్టీలకు పెద్దపీఠ వేసి వారిని ఆదుకోవడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ముస్లింలకు హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం కలికిరిలో ముస్లిం మైనార్టీ పెద్దలతో యువనేత నారాలోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా యువనేత నారాలోకేష్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లింలను ఆదుకునేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ముస్లింలను ఆదుకునేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఆ పథకాలన్నీ రద్దు చేసిందన్నారు. అధికారంలోకి రాగానే ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటుచేసి ముస్లింలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముస్లిం కార్పోరేషన్ పదువులు ఉన్నప్పటికి ముస్లింలను ఆదుకొన్న దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం మైనార్టీలపై దాడులు జరుగుతున్నా పలువురు ముస్లిం సోదరులు ఆత్మహత్యలు చేసుకొంటున్నా వారిని పట్టించుకునే నాధులే కరువయ్యారని యువనేత నారాలోకేష్ ఆరోపించారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు చెందిన అంజాద్‌బాషా ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికి ఆయన పెన్ను ఉన్నా రాయడానికి ఇంకులేని వ్యక్తిలా మారారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వక్స్‌బోర్డు ఆస్థులను కాపాడేందుకు జ్యూడిసియల్ సిస్టం తీసుకువస్తామని, అదే విధంగా ఉర్దూ డిఎస్సి నిర్వహించి యువకులను ఆదుకొంటామని తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు స్థలాలు పీలేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి సిద్దంగా ఉంచారని అధికారంలోకి రాగానే పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ముస్లింలకు హామీ ఇచ్చారు. ఓ ముస్లిం మహిళ గల్ఫ్ దేశాల్లో తమపై కేసులు పెట్టి వేధిస్తున్నారని తమ దేశానికి రప్పించే వారే కరువయ్యారని లోకేష్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన లోకేష్ గల్ఫ్ దేశాల్లో ఎన్ఆర్ఐటి అనేది ఉంటుందని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి ఉన్నప్పుడు మన రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్ళినవారికి ఏమైనా ఇబ్బందులు వస్తే ఉచితంగా విమానం టికెట్టు బుక్‌చేసి రాష్ట్రానికి తీసుకువచ్చే విధంగా ఉండేదన్నారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం వచ్చి వీటికి దిక్కే లేకుండా పోయిందని మేము అదికారంలోకి రాగానే ఆదుకునేవిధంగా కృషి చేస్తామని లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరు నియోజకవర్గంలో అడుగుపెట్టిన నారాలోకేష్‌కు రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్ మైనార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా హాజరత్, సీనియర్ నాయకులు అఫ్రోజ్‌బాషా, సిరాజ్ సాహుద్దీన్, టిడిపి ముస్లింమైనార్టీ నాయకులు అధికసంఖ్యలో యువగళం పాదయాత్రలో పాల్గొని యువనేత నారాలోకేష్ వెంట నడిచి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

# మంగంపేట భూముల నష్టపరిహారంలో మతలబులు

- అనర్హులకు అందలం.. అర్హులకు మొండి చెయ్యి - భూ రికార్డుల్లో ఒకరు.. అనుభవంలో మరొకరు

- తలబాదుకుంటున్న రెవెన్యూ శాఖ - అర్హులకు న్యాయం చేయాలంటున్న బాధిత రైతులు

- రికార్డుల తారుమారుపై గుసగుసలు





**ఓబులవారిపల్లె, మార్చి 7, ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ గనుల విస్తరణ కోసం మంగంపేట, కొర్లకుంట రెవెన్యూ పొలం భూముల వ్యవహారం నష్టపరిహారంలో మతలబులు ఉన్నాయంటూ బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. మరో పక్క అర్హులకు మొండి చెయ్యి, అనర్హులకు అందలం అంటూ బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా భూ అనుభవంలో ఒకరు, భూ రికార్డుల్లో మరొక రైతు పేర్లు ఉండడంతో రెవెన్యూ అధికారులు తలబాదుకుంటున్నారు. అయినా అన్ని విధాలా పునరాలోచించి అవార్డులు పాస్ చేస్తున్నప్పటికీ ఎక్కడో ఓ చోట మా తాతలకు సంబంధించి, మా పిత్రార్జితం, మాకు ఈ భూములపై హక్కులున్నాయంటూ బాధిత రైతులు హైకోర్టులను కూడా ఆశ్రయిస్తున్నారు. ఇదేమీ లెక్క చేయకుండా గతంలో ఉన్న కొంత మంది రెవెన్యూ అధికారులు రికార్డులు తారుమారు అయినప్పటికీ ప్రస్తుత రికార్డుల్లో ఉన్న రైతుల పేర్లను బట్టి పరిహారం అందించేందుకు అవార్డులు పాస్ చేసేందుకు సన్నద్ధం చూపుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. గతంలో ఉన్న రెవెన్యూ అధికారులు ఉన్న వారి పేర్లను అడంగల్, వన్‌బీలో సైతం పేపర్లు మార్చి వారికి సంబంధించి రైతులకు వారి వద్ద నుంచి భారీగా ముడుపులు అందుకొని కొత్త రికార్డులు సృష్టించారనే విమర్శలు ఎక్కడ చూసినా గుస గుసలు వినిపిస్తున్నాయి. సంబంధిత రైతులు మాకు అమ్మేశారని, కొంత మంది రైతులు భూములకు సంబంధించిన డాకుమెంట్లు తయారు చేసుకొని పరిహారం పొందినట్లు విమర్శలున్నాయి. ఏది ఏమైనా రెవెన్యూ శాఖ పునరాలోచించి భూములు నష్టపరిహారం పంపిణీలో జాగ్రత్తలు తీసుకొని అర్హులైన రైతులకు పరిహారం అందేలా చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా వందల సంవత్సరాల క్రితం నుంచి కాపుపల్లె, హరిజనవాడ, అగ్రహారం స్థానికంగా మంగంపేట పంచాయతీలోనే ఉన్న రైతులకు కాకుండా వేరే గ్రామాల రైతులకు సంబంధించి భూములు మంగంపేట రెవెన్యూలో ఎలా వస్తాయని మరికొంత మంది ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా స్థానికంగా కొందరు రైతులకు చెందిన భూములు తాతల ముత్తాల కాలం నుంచి ఉన్న భూములను వేరే వారు ఆక్రమించి అనుభవిస్తూ రికార్డులు తారు మారు చేసి అర్హులైన రైతులను పక్కకు నెట్టేశారని మరికొంత మంది రైతులు అర్హులైన వారు విమర్శిస్తున్నారు. అన్ని విధాలా రెవెన్యూ అధికారులు ఆలోచించి అర్హులైన రికార్డులే కాకుండా భూములు ఎవరివి? ఎప్పటి నుంచి వీరి అనుభవంలో ఉన్నవి తదితర విషయాలను గ్రామస్థుల ద్వారా తెలుసుకొని అర్హులైన భూ యజమానులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటే అందరికీ మంచిదని రైతులు కోరుతున్నారు.

## ఎన్నికల నియమ నిబంధనల మేరకు విధులను నిర్వర్తించండి

### జె.సి. సాయికాంత్ వర్మ

**కడప, మార్చి 7 ప్రభాతవార్త :**

పట్టభద్రులు , ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు నియమ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేశామని జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుట్టపర్తి, కడప,అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన జేసీలు, డిఆర్వోలు , నోడల్ అధికారులతో శాసనమండలి ఎన్నికల నిర్వహణకై ఏర్పాట్లపై అనంతపురం జిల్లా రిటర్నింగ్ అధికారి నాగ లక్ష్మి వీసీ నిర్వహించారు. ఈ విడియో కాన్ఫరెన్స్ కు కడప కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ వి సి హాల్ నుండి డిఆర్వో గంగాధర్ గౌడ్ , ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనాతో కలసి జేసి సి.ఎం.సాయికాంత్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.. జిల్లాలో శాసన మండలి ఎన్నికలను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు.ఈ నెల మార్చి 10 తేదీన ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు మరో దఫా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ సామాగ్రి ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. బ్యాలెట్ పత్రం,బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై పివోలు,ఏపీవోలు,ఓపివోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కౌంటర్లు, నార్మల్, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు, తదితర ప్రాంతాలవద్ద నియమ నిబంధనల మేరకు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళా చట్టాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**ఈ లోకంలో స్త్రీ లేకపోతే జననం లేదు.. స్త్రీ లేకపోతే గమనం లేదు... స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడుతారో అక్క దేవతలు పూజలందుకుంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడరో అక్క ఎంత గొప్ప సత్కార్యాలు చేసినా ఫలింపవని మనుస్మృతిలో తెలుప బడింది. మరి మనల్ని కంటిపాపలా కాపాడే స్త్రీ మూర్తిని స్మరించుకోవడం మన బాధ్యత. తల్లిగా లాలిస్తూ... చెల్లిగా తోడుంటూ... భార్యగా బాగుగోలు చూస్తూ సేవకురాలిలా పని చేస్తూ కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుంది మహిళ. అంతటి గొప్ప మహిళల కోసం ఏర్పాటు చేయబడిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందుగా మహిళలందరికీ శుభాకాంక్షలు.**



క్లారా జెట్కిన్



అంతరా ్జతీయ మహిళా దినోత్స వం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. దీనిని ఐక్యరాజ్య సమితి గుర్తించి ప్రతి ఏటా నిర్వహిస్తోంది. దీని పుట్టుకకు బీజాలు 1908లో పడ్డాయి. తక్కువ పని గంటలు, మెరుగైన జీవితం, ఓటు హక్కు కోసం న్యూయార్క్స్ సిటీలో 15వేల మంది మహిళలు ప్రదర్శన చేశారు. వీరి డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్స రంలో జాతీయ మహిళా దినోత్స వాన్ని ప్రకటించింది. వాస్త వంగా కొనసాగుతున్న అసమానతలపై అవగాహన పెంచేందుకు ధర్నాలు, నిర సనలు చేపట్టడం ఈ దినోత్స వం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం. కుటుంబ, ఆర్థిక భారాలను సైతం నేడు స్త్రీ శక్తి లాగుతోంది. ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికి తామేమీ తీసిపోమని చాటి చెబుతోంది. మేం ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తోంది. సమాజంలో తమకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నారు. కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన ఇంజర్నేష నల్ కాన్ఫరెను ్స ఆఫ్ వర్కింగ్ ఉమెన్ సదస్సు లో క్లారా జెట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్స వం ప్రతిపాదన చేయడంతో 17 దేశాల నుంచి ఈ సదస్సు కు హాజరైన 100 మంది మహిళలు ఆమె ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరిం చారు. అంత ర్జా తీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్కు, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలో నిర్వహించారు. 2011లో అంతర్జాతీయ మహిళా దినోత్స వ శతాబ్ది వేడుకలు జరిగాయి. ప్రతి యేటా ఏదో ఒక ఇతివృత్తంతో ఈదినోత ్స వాన్ని నిర్వహించడం పరిపాటిగా మారింది.

**మార్చి 8వ తేదీనే ఎందుకు జరుపుకోవాలి?** :1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు ఆహారం - శాంతి డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తరువాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా-2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అపుడు తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును మంజూరు చేసింది. మహిళలు ఈ సమ్మెకు దిగిన రోజు జూలియన్ క్యాలెండర్ ప్రకారం (అప్పట్లో రష్యాలో ఈ క్యాలెండర్‌నే అనుసరించే వారు) ఫిబ్రవరి 23 ఆదివారం వచ్చింది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఆ రోజు మార్చి 8వ తేదీ. అప్పటి నుంచి మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్స వంగా జరుపుకుంటున్నారు.



**హక్కులు అమలులో పక్షపాత ధోరణి**

మహిళలు హక్కులు సాధించి వందేళ్ల దాటినా. వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు పక్షపాతధోరణి వహిస్తు న్నాయి. ఆర్థిక స్వావలంబన సాధించినా సరైన ప్రోత్సా హం లభించక వెనుకబడి ఉండటం బాధాకరం. ఇప్పటికైనా ప్రభు త్వాలు మహిళల పట్ల తమ చిత్తశుద్ధిని అమలు చేయాలి.

- రాజేశ్వరమ్మ, కందుల గ్రూప్స్ కరస్పాండెంట్.



**చట్టాల అమలులో అలసత్వం**

మహిళల సంరక్షణకు ప్రభుత్వాలు చట్టాలు ఎన్ని తెచ్చినా వాటిని అమలు చేయడంలో అలసత్వం వహిస్తున్నారు. ఫలి తంగా రోజురోజుకు మహిళల పట్ల దాడులు జరుగు తున్నా యి. హత్యలు, ఆత్మహత్యల సంఖ్య పెరుగుతున్నాయి. ఇప్ప టికైనా ప్రభుత్వాలు స్పందించి న్యాయం చేయాలి.

- రమణి, శివశివాణి స్కూల్ కరస్పాండెంట్.

## మహిళలు స్వయం నిర్ణయాధికారం సాధించాలి

మైదుకూరు మార్చి 8, ప్రభాతవార్త



మహిళలు స్వయం నిర్ణయాధికారం సాధించాలని మైదు కూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి యస్. ఖాజా మొయినుద్దీన్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మైదుకూరు పట్టణంలోని మేధా జూనియర్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల రెవెన్యూ అధికారి అనురాధ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని స్త్రీ లేకపోతే మనుగడ అనేది లేదని శ్రీ ఒక శక్తి కాదని ఒక మహిళ శక్తి అని అన్నారు. అనంతరం మైదుకూరు రూరల్ ఎస్సై గణ మద్దిలేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకంగా దిశయాప్ ప్రవేశపెట్టిందని కావున ప్రతి మహిళా దిశా యాప్ ను సద్వినియోగపరుచు కున్నప్పుడే మహిళలపై జరుగుతున్న అత్యా చారాలను అరికట్టవచ్చును అన్నారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవిం చాలని అన్నారు. కార్య క్రమంలో ఏజీఎం జ్వాల నరసింహ శర్మ. ఎన్. శ్రీని వాసులు తదితర లాయర్లు కాలేజీ కరస్పాండెంట్ నర్సింలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో షబ్ ఏ బరాత్

పెద్ద తిప్ప సముద్రం, మార్చి 7, ప్రభాతవార్త



ఆంగ్ల సంవత్సరం ప్రకారం మన భారత దేశంలో మార్చి 7న తేదీ మంగళవారం రోజు రాత్రి షబే ఏ బరాత్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన పిటిఎం గ్రామంతో పాటు పలు గ్రామాలలో మసీదులను అందంగా విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. అనంతరం ష బే ఏ బరాత్ రాత్రి ము స్లింలందరూ మసీదుల్లో నఫిల్ నమాజులు అర్ధరాత్రి ముస్లిం స్మశాన వాటికకు వెళ్లి తమకు సంబంధించిన సమాధుల వద్దకు సందర్శించి వాటిపై పూలు గంధపు నీరు చల్లి వారి ఆత్మకు శాంతి కలగాలని ముస్లింలు ప్రార్థనలు జరు పుకున్నారు. అయితే ప్రతి ఏటా జరిగే ఈ పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధ లతో ఉపవాసాలు ఉంటూ మంగళవారం రోజున రాత్రి మొత్తం నమా జులు చేస్తూ ప్రతి ముస్లిం పవిత్ర ప్రార్థనలు. ఖురాన్ పఠన: చేసిన వారి కోరికలను అల్లాహ్ తహల మందిస్తాడని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో సమాధుల వద్దకు సందర్శించే మహా పుణ్యమని భావించి పండుగను పవిత్రంగా జరుపు కున్నారు. ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో మసీదులకు సందర్శించడంతో మంగళవారం రోజు రాత్రి కితకిటలాడాయి.

## వైకాపా రీజనల్ చేనేత అధ్యక్షులుగా భువనేశ్వర సత్య

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ చేనేత విభాగం అధ్యక్షులుగా నీరుగుట్టు వారి పల్లెకు చెందిన భువనే శ్వరసత్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కీలకంగా వ్యవహరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు. మూడున్నరేళ్ళ వైకాపా పాలనలో చేనేతలకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందన్నారు. తాను వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. నీరుగట్టువారి పల్లెలో వైకాపా కౌన్సిలర్ల గెలుపుకు శాయశక్తులా కృషి చేశారు. గతంలో ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాద యాత్ర సందర్భంగా చేనేత సదస్సుకు వేలాది మంది చేనేతలను తరలించి విజయవంతానికి కృషి చేశారు. చిత్తూరు, అన్నమయ్య, సత్యసాయి, అనంత పురం జిల్లాల రీజనల్ అధ్యక్షులుగా తనను నియమించడం పట్ల అభినందనలు తెలిపారు.

## లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



మదనపల్లెలో రెండు రోజులు పాటు జరిగే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ కోరారు. మంగళ వారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8న సాయంత్రం 4గంటలకు రూరల్ మండలంలోని కాశీరావుపేటకు లోకేష్‌పాదయాత్ర చేరుతుం దన్నారు. 9న ఉదయం 9గంటలకు సిటిఎం ద్వారా దేవతానగర్ వరకు పాద యాత్ర కొనసాగుతుందన్నారు. 10న ఉదయం దేవతానగర్ నుంచి పట్టణం లోని సిటిఎం రోడ్డు, టౌన్‌బ్యాంకు సర్కిల్, బెంగుళూరు బస్టాండు, కదిరిరోడ్డు, నీరు గట్టువారిపల్లె, అమ్మచెరువు మిట్ట వరకు కొనసాగుతుందన్నారు. అదే రోజు సాయంత్రం 4గంటలకు రంగనాథ్ పెట్రోల్‌బంకు పక్కన బహిరంగ సభ ఉంటుం దన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి లోకేష్ సభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, నాయకులు ఎస్.ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, నీలకంఠ, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## నకిలీ హిజ్రాలపై చర్యలు తీసుకోవాలి

### రాయలసీమ అధ్యక్షురాలు ఆదోని

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



బయట ప్రాంతాల నుంచి కొందరు నకిలీ హిజ్రాలు పట్టణంలో తిరుగుతూ పలువురిని మోసగిస్తున్నారని వీరిపై పోలీ సులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాయలసీమ అధ్యక్షురాలు ఆదోని తెలిపారు. కాకినాడకు చెందిన ఓ వ్యక్తి హిజ్రా పేరుతో వ్యవహరిస్తూ పలువురిని మోసగిస్తూ దోచుకొంటున్నారన్నారు. రైళ్లల్లో ప్రయాణిస్తూ మాయమాటలు చెప్పి హిజ్రాల పేరుతో దోచుకొంటున్నారన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని నిజమైన హిజ్రాలకు న్యాయం చేయాల న్నారు. తాము సాంప్రదాయ పద్ధతిగా వ్యవహరిస్తూ ఆచారాలు పాటిస్తున్నా మ న్నారు. నకిలీ పేరుతో వ్యవహరించే వ్యక్తి మత్తు పదార్థాలతో పలువురిని మోస గిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

## టిడిపిలో వాల్మీకులకు సముచిత స్థానం

### వాల్మీకిసంఘం నాయకులు పులి శ్రీనివాసులు

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :





నారాలోకేష్ యువగళం పాదయాత్ర లో వాల్మీకులకు కేటాయించిన సమ యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాల్మీకి సంఘం నాయకులు పులి శ్రీని వాసులు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గానికి 9న నారాలోకేష్ పాదయాత్ర విచ్చే స్తుందని వాల్మీకుల సమస్యల గురించి, ఎస్‌టి పునరుద్దరణ గురించి వినతి పత్రాలు స్వీకరించడానికి వాల్మీకులు అందరూ విచ్చే యాలన్నారు. వాల్మీకులతో నారాలోకేష్ ముఖాముఖి కార్యక్రమంలో ఉదయం 8గంటలకు జరుగుతుం దన్నారు. నియోజకవర్గంలోని వాల్మీకులు అందరూ తరలి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వాల్మీకులు జయసింహం, భాస్కర్, మంజునాథ్, నరసింహులు, సోమశేఖర్ పాల్గొన్నారు.

## వైభవంగా కదిరిపౌర్ణమి వేడుకలు

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీఅభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళ వారం కదిరిపౌర్ణమి వేడుకలు వైభవంగా జరి గాయి. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఉదయం 5గంటల నుంచి పంచామృ తాభిషేకం జరిగింది. వందలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కదిరి పౌర్ణమి వేడుకల్లో భాగంగా ఈ ఏడాది కూడా వైభవంగా జరిగింది. శ్రీవారినగర్‌కు చెందిన పలువురు స్వామివారి పూజలు విజయవంతానికి కృషి చేశారు.

## చోరీ కేసులో అన్నదమ్ములకు జైలుశిక్ష

మదనపల్లెక్రైం, మార్చి 6 ప్రభాతవార్త :



ద్విచక్రవాహనం చోరీకేసులో అన్న దమ్ములకు జైలుశిక్ష విధిస్తూ మదనపల్లె రెండో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి ప్రవీణ్‌కుమార్ మంగళవారం తీర్పు చెప్పి నట్లు రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలి పారు. సిఐ కథనం మేరకు చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన శివకుమార్ అతని సోదరుడు లక్ష్మీపతిలు గత ఏడాది డిసెంబర్ 16న జిల్లా ఆసుపత్రిలో ద్విచక్రవాహనాన్ని చోరీ చేశారు. దీంతో బాధి తులు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ చంద్రమోహన్ నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. నిందితల వద్ద నుంచి ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని జైలు కు పం పారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావడంతో నిందితులపై 18నెలలు జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పినట్లు సిఐ తెలిపారు. జైలుశిక్ష పడిన ఖైదీలను జైలుకు తరలించామన్నారు. ఈకేసులో ఏపిపిగా డాక్టర్ ఉమాదేవి వ్యవహరించి నిందితులకు జైలుశిక్ష పడేలా వాదించారని సిఐ తెలిపారు.

## యువనేత నారాలోకేష్ వెంట అవినాష్‌రెడ్డి

కలికిరి, మార్చి 7 ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి వెంట టిడిపి కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి కె.అవినాష్ రెడ్డి, కె.కౌషిక్‌రెడ్డి, వేలాదిమంది తన అనుచరులతో యువనేత లోకేష్ వెంట నడిచి యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. పీలేరు నియోజకవర్గంలో యువ నేత అడుగు పెట్టగా యువనేత అవినాష్‌రెడ్డి కలికిరి మండలం నుంచి తన అను చరులతో ద్విచక్రవాహనాల్లో భారీగా పీలేరుకు వెళ్ళి నారాలోకేష్‌కు ఘన స్వాగ తం పలికి యువగళం పాదయాత్రకు సంఘీభావం పలికారు. మంగళవారం కూడా యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా యువకుల్లో చైతన్యం తీసుకు వస్తానని అన్నారు.

## గజ వాహనంపై వెంకటేశ్వరస్వామి దర్శనం

రామసముద్రం, మార్చి 7 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని చెంబకూరు పంచాయితీ కేంద్రంలో వెలసియున్న శ్రీ గట్టు వేంకటేశ్వరస్వామి ఉత్స వాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉత్స వాల్లో భాగంగా వేంకటేశ్వరస్వామి గజవాహనంపై దర్శన మిచ్చారు. ఈ వాహనాన్ని పురవీదుల గుండా తిప్పి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్య క్రమంలో ఆలయఅర్చకులు, భక్తులు కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కంటేశ్వరుని తిరుణాల

రామసముద్రం, మార్చి 7 ప్రభాతవార్త :

మండలంలోని ఊలపాడు పంచాయితీ నరసాపురం గ్రామంలో ప్రముఖ శ్రీ ముక్కంటేశ్వర స్వామి ఉత్స వాల్లో భాగంగా మంగళశారం తిరుణాల ఘనంగా నిర్వహించారు. ఉత్స వాలు మూడురోజులు పాటు జరగనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలోనూ బంధువుల సందడి నెలకొని ఉంటుంది. ఈ ఉత్స వాలను స్థానిక గ్రామస్థులు స్వామివారిపూజలను ఘనంగా నిర్వహించారు. ఈ తిరునాలకు ఆంధ్రా, కర్నాటక, ఇతర ప్రాంతాలన ఉంచి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొ ని మొక్కులు తీర్చుకొన్నారు. ఈ తిరుణాలకు విచ్చేసిన భక్తులకు అన్న దానం నిర్వహించారు. తిరునాళ్లలో గారడిబొమ్మలు, తొలుబొమ్మలాటలు, చెక్క భజన లు, కోలాటాలు, భాజాభజంత్రీల నడుమ స్వామివారిని పల్లకిలో పురవీధుల్లో ఊరేగించారు.

## కలికిరి మండలంలో టిడిపి జోష్

కలికిరి, మార్చి 7 ప్రభాతవార్త :

కలికిరి మండలంలో తెలుగుదేశం పార్టీ తమ జోష్‌ను నింపింది. మండ లంలో మొదటి నుంచి నల్లారి కుటుంబానికి కంచుకోటగా ఉంటోంది. నల్లారి కుటుంబాలు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీదే మెజార్టీ దక్కించుకొని అధికారంలోకి వస్తుంది. కానీ గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి పార్టీ ఎన్నికలు బైకాట్ చేయడంతో వైసిపి పార్టీ కలికిరి మండలం కైవసం చేసుకొంది. మండలంలో నల్లారి వీర్గయులు తమ ప్రాధాన్యత తగ్గలేదు. టిడిపి లో నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరడంతో కలికిరి మండలం నల్లారి కుటుంబ అనుచరులు టిడిపిలో ఉంటున్నారు. ఈ క్రమంలో కలికిరి సర్పంచ్ నల్లారి కుటుంబానికి ప్రత్యర్థిగా ఉన్న రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలోచేరడంతో టిడిపికి మరింత ఉత్సా హాన్ని ఇచ్చింది. ప్రతాప్‌కుమార్‌రెడ్డికి పార్టీలతో సంబంధాలు ఉన్నా వ్యక్తిగతంగా బంధవర్గం, అనుచర వర్గం అధికంగా ఉండడంతో తెలుగుదేశం పార్టీకి మరింత ప్రాధాన్యత పెరిగింది. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీలో కలికిరి మండలం మునోళ్ళపల్లె పంచాయితీ బిసిసంఘం నాయకులు కోటకొండ రవికుమార్,మహాల్‌కు చెందిన మాజీ సర్పంచ్ వై.సతీష్ కుమార్‌రెడ్డి టిడిపిలో చేరారు. దీంతో మండలంలో రాజకీయంగా పెనుమార్పులు చోటుచేసుకొంటాయని రాజకీయ నాయకులు, మేధావుల్లో చర్చ జరుగుతున్నది. జరగబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో టిడిపి అభ్యర్తి నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డికి అత్యధికంగా మెజార్టీ వచ్చి ఎమ్మెల్యే అభ్యర్తిగా గెలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, మార్చి 7 ప్రభాతవార్త :

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స లు పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీకి చెందిన రామాజంఉలు(75) ఇతని బంధువు రాజేష్(40) మంగళవారం పుంగనూరురోడ్డులోని కనమలో గంగమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్ళారు. తిరిగి ద్విచక్రవాహనంలో వస్తుండగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు కారులో ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు. కలికిరి మండలం వలవలి గ్రామానికి చెందిన పెద్దరెడ్డెప్ప(75)సొంత పనిపై నగిరిమడుగు గ్రామానికి వెళ్ళారు. తిరిగి గడి వద్ద బస్సు దిగి రోడ్డు దాటుతుండగా చరవాణిలో మాట్లాడుతూ ద్విచక్రవాహనంలో వేగంగా వచ్చిన యువకుడు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స లు చేపట్టారు. కలికిరి పోలీసులు సమాచారం అందజేశారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, మార్చి 7 ప్రభాతవార్త :

అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి బావిలో పడి మృతి చెందాడు. ఈ సంఘటన మదనపల్లె పట్టణంలో మంగళవారం వెలుగు చూసిం ది. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని ఎస్టేట్ ఇసుకనూతనపల్లె మధ్యలో ఉన్న వ్యవసాయబావిలో 50నుంచి 55ఏళ్ళ వయస్సు గల వ్యక్తి పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించి రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ ఆదేశాల ప్రకారం ఏఎస్ఐ రమణ సంఘటనా స్థలానికి చేరుకొనిస్థానికుల సాయంతో మృతదేహం బావిలోనుంచి వెలికితీయించి శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రి మార్చిరికి తరలించారు. మృతుడు వివరాలు తెలిసిన వారు రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## సూచిక ఫ్లెక్సీలు పంపిణీ

చిన్నమండెం.మార్చి07 ప్రభాతవార్త



నిన్న రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ రాయ చోటి టౌన్ ఆద్వర్యంలో సురభీ ఐరన్ మార్ట్ అధినేత బి.ఓబుల్‌రెడ్డి ఆర్థిక సహా యంతో సూచిక ఫ్లెక్సీలును ఎస్ఐ రమేష్ బాబు, ఈవో కొండారెడ్డిలకు ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లా డుతూ మల్లూరమ్మ జాతరకు చుట్టుపక్కల నుంచి ప్రజలు అత్యధికంగా తరలి వస్తారని వాళ్లందరికి ఇబ్బంది లేకుండా సూచిక ఫ్లెక్సీలును లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆద్వర్యంలో సురభీ ఐరన్ అధినేత బి.ఓబుల్‌రెడ్డి ఆర్థిక సహా యంతో అందజేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ ఆటంకం కలగ కుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనంతరం ఎస్ఐ రమేష్‌బాబు మాట్లా డుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎక్కడ ఏ అవసరం వచ్చినా మేము న్నా మంటూ ఆపన్న హస్తంగా సహాయం చేస్తున్నారని తెలిపారు. సూచిక ఫ్లెక్సీలు అందించినందుకు లయన్స్‌క్లబ్ వారికి, దాత ఓబుల్‌రెడ్డికి దన్యవాదాలు తెలి పారు. కార్యక్రమంలో ఉపాద్యక్షులు లయన్ వి.హరీష్‌చంద్ర, బాను, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లీం సోదరులకు షబ్-ఎ-బరాత్ శుభాకాంక్షలు

రాయచోటి.మార్చి07 ప్రభాతవార్త

షబ్-ఎ-బరాత్ ముస్లీంల ప్రధాన పండుగలలో ఒకటి. ఇది ఆరాధన రాత్రి ప్రతి సంవత్సరం షబాన్ 14వ తేదీన సూర్యాస్తమయం తర్వాత షబ్ ఎ బరాత్ రాత్రి ప్రారంభమవుతుంది. షబ్ అంటే రాత్రి బరాత్ అంటే అమాయకత్వమని అన్నారు. ఈ రోజున మరణించిన పూర్వీకులు సమాదులను వారి ప్రియమైన వారిచే వెలిగిస్తారు. ప్రార్దనలు చేస్తారు. నమ్మకం ప్రకారం ఈ రాత్రి అల్లాహ్ తమ ప్రియమైన వారితో లెక్కలు తేల్చడానికి వస్తాడు. ఈ రోజున ఎవరైనా తమ పాపాలకు క్షమాపణ కోసం అల్లాహ్ ను హృదయపూర్వకంగా అడుగుతారు. రాత్రంతా మేలుకుని అల్లాహ్‌ను ఆరాధించే రోజు. ముస్లీంలకు షబ్-ఎ-బరాత్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రారంభోత్సవం ఆహ్వానం

గాలివీడు.మార్చి07 ప్రభాతవార్త

గాలివీడు ఆలయాల అభివృద్ధి కమిటి సహాయ సహకారాలతో గాలివీడు బురుజుపల్లి-1 హరిజనవాడకుంట ముందర రూపుదిద్దుకుంటున్న మాతమ్మ అమ్మవారి ఆలయ ప్రారంభోత్స వము వేద పండితులు శ్రీనాగఫణీ శర్మ నిశ్చయించిన ముహూర్తము ప్రకారం మార్చి 8, 9తేదీలలో అంగరంగ వైభవంగా జరుపబడును. మార్చి 9వ తేదీన విగ్రహ ప్రతిష్ట రోజున అన్నదాన సమారాధన ఉందనీ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

## సేంద్రీయ ఎరువులతో అధిక లాభాలు

వేంపల్లె, మార్చి 7, ప్రభాతవార్త :



సేంద్రీయ ఎరువులను వినియోగించడం వల్ల అధిక లాభాలు ఉన్నాయని బిఎస్ఆర్ రైతు ఫర్టిలైజర్స్ బుసిరెడ్డి, సాంబశివారెడ్డిలు అన్నారు. వేంపల్లె మండ లంలోని తాళ్లపల్లె, చుట్టుపక్కల గ్రామాల్లో రైతులతో విదేశీ యువతి కాటలిన్ ముఖాముఖి నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం గురించి రైతులతో చర ్చిం చారు. కార్యక్రమంలో రైతులు టి.శేఖర్‌రెడ్డి, గంగయ్య, వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమానికి ఎంపిక

వేంపల్లె, మార్చి 7, ప్రభాతవార్త :



స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ వారు ఆపదమిత్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. ఇందుకు సంబంధించి రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేయగా మన జిల్లా నుండి పంచాయతీ కార్య దర్శి నాగభూషణ్ రెడ్డిని ఎంపిక చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను తప్పనిసరిగా నెరవేరుస్తాననిచెప్పారు.

## ఘనంగా కనకరుద్రమ్మ తిరునాల

పుల్లంపేట, మార్చి 7 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం రామసముద్రం పంచాయతి దేవరగట్టువద్ద వెలసి యున్న కనకరుద్రమ్మ దేవాలయం వద్ద తిరునాల అత్యంత వైభవంగా జరి గింది. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ తిరునాల జరుగుతూనే ఉంది. మామూలుగా అయితే సాయంత్రం 7 గంటలకు ఊయలపాన్పు సేవతో తిరునాలను ముగుస్తుంది. ఈసారి విపరీతంగా భక్తులు రావడంతో తిరునాలను 8 గంటల వరకు కొనసాగిస్తూనే ఉన్నారు. చిమ్మచీకటిలో తిరునాలలో భక్తులు అటవీ ప్రాంతంలో రావడం విశేషం. ఉద యాన్నే అమ్మవారిని ఊటుకూరు నుంచి తెచ్చి ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా తిరునాలలో అన్నదాన కార్యక్రమాలు, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయ డం జరిగింది. పుల్లంపేట పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళ చాందినిబండ్లు కట్టి మొక్కుబడులను తీర్చుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహిస్తాం

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 7 ప్రభాతవార్త



పట్టభద్రుల ఎన్నికల్లో రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన గ్రాడ్యుయేట్ లతో తమపార్టీ ముఖ్యులతో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత తమ కార్య కర్తలతో చర్చించినట్లు రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో ఆయన ఎమ్మెల్సి అభ్యర్థి సోద రుడు రమాకాంత్‌రెడ్డితో చర్చించినట్లు ఆయన తెలిపారు. మండలంలో గ్రాడ్యు యేట్స్ తో ముమ్మరంగా ప్రచారం చేశామని, గెలుపు గ్యారంటీగా సాధిస్తామని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రాజు, రవూఫ్, సిద్దయ్య, విసి విజి లెన్స్ అండ్ మానటరింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, లక్ష్మీకర, వైసిపి నేతలు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి పాల్గొన్నారు.

## సబ్‌సెంటర్‌ను పరిశీలించిన జిల్లా క్రికెట్ కమిటీ

నందలూరు, మార్చి 7 ప్రభాతవార్త



నందలూరు మండలం అరవపల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోని క్రికెట్ సబ్‌సెంటర్‌ను జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరి రెడ్డిప్రసాద్, జిల్లా క్రికెట్ ఆర్గనైజర్ ఖాజామొద్దీన్ గతవారం సిమెంట్ క్రికెట్ పిచ్ ఇస్తామని హామీ ఇచ్చి వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం కడప క్రికెట్ అసోసియేషన్ స్టేడియం క్యూరేటర్ బాలరాజు వచ్చి పిచ్‌కు అవసరమైన పనులను పరిశీలించి వీలైనంత త్వరలో సిమెంటుతో పిచ్‌ను తయారు చేస్తామని చెప్పడం జరిగింది. 30 మంది దాకా పిల్లలు క్రికెట్ కోచింగ్‌కి వస్తున్నారని వారికి అన్నివిధాల సహాయ సహకారాలు ఉమ్మడి కడపజిల్లా క్రికెటర్ అసోసియేషన్ నుంచి అందిస్తామని బాలరాజు అసోసియేషన్ తరపున హామీ ఇవ్వడం జరిగిం దని సబ్‌సెంటర్ కోచ్ ఫిరోజ్‌ఖాన్‌లోడి తెలిపారు. కార్యక్రమంలో సబ్‌సెంటర్ ట్రైనర్ శివకోటి, మెటీరియల్ ఇంఛార్జి మహమూద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లక్ష్మినరసింహా స్వామి ఉత్సవాలు

ఒంటిమిట్ట మార్చి7ప్రభాతవార్త:



మండలంలోని పెన్నపేరూరు పంచాయితీలోని వెంకటాయపల్లిలో వెలసిన లక్ష్మి నరసింహా స్వామి తిరునాల వైభవంగా జరిగింది. మంగళవారం వేకువ జామునే మూలవిరాట్‌లకు అభిషేక ం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరునాల సందర్భంగా బండలాగుడుపోటీలను నిర్వహించారు. ఈ పోటీలను రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్‌లు ఇరంగంరెడ్డి సుబ్బారెడ్డి, ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి,ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి, సిద్దవటం మార్కెట్ కమిటి చైర్మన్ ముమ్మడి శ్రీదర్‌రెడ్డి, మండల జెఎసికన్వీనర్ దున్నుతల రఘురాంరెడ్డి, గోల్లపల్లి సర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, పెన్నపేరూరు ఎంపిటిసి నారాయణరెడ్డి, సర్ప ంచ్ దిబ్బయ్య, గజ్జల శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

## నేతలతో కలిసి వాలంటీర్లు ఓటర్ల ప్రచారం

### నిలదీయడంతో వాగ్వాదం

రాజంపేట అర్బన్, మార్చి 7 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం మన్నూరులో పనిచేస్తున్న నలుగురు వాలంటీర్లు వైకాపా నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ వారి చిరునామాలు వాలంటీర్లు చెబుతూ పార్టీ నాయకులను తీసుకెళ్లారు. ఇదే సమయంలో టిడిపి నేతలు వాలంటీర్ల ప్రచారంలో పాల్గొని ఓటర్ల వద్దకు అధికారపార్టీ నేతలు తీసుకెళుతున్నట్లు తెలియడంతో టిడిపి మహిళా అధ్యక్షురాలు మిరియాల జ్యోతి అడ్డుకొన్నారు. దీంతో వైకాపా, టిడిపి నేతల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం టిడిపి నేతలు వీడియోలు తీయ దంతో వాలంటీర్లు అక్కడి నుంచి జారుకున్నారు. ఈ వ్యవహారం సామాధ్య మాధ్యమాల్లో వైరల్ అయింది.

## శాస్త్రసవేత్తల సలహాలను పాటించాలి

రైల్వేకోడూరు రూరల్, మార్చి 7 ప్రభాతవార్త

అరటి రైతులు ఉద్యానశాఖ శాస్త్రవేత్తల సలహాలను, సూచలను పాటిం చాలని అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవరాజపురం వెంకటరాజు అనే అరటిరైతు పంటను పంజం సుకుమార్‌రెడ్డి, ఉద్యానశాఖ శాస్త్రవేత్తలు, కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో సబ్సిడీతో కూడిన ఎరువులను, పంట రుణాలను అందజేస్తున్నదని, అన్నారు. శివరామ కృష్ణ, డాక్టర్ తనూజ, కోడూరు ఉద్యాన శాఖ అధికారి ఆసియా, వ్యవ సాయాధి కారి సుధాకర్, జడ్‌పిటిపి రత్నమ్మ, సర్పంచ్ ఆర్‌వి రమణ పాల్గొన్నారు.

**డాక్యుమెంట్ పోయినవి**

రూపరాజు మధుసూదన్‌రావు, తండ్రి ఆర్.వి. కొండయ్య, డోర్.నెం. **10-1-436**, సురేంద్రనగర్, బద్వేల్. కడప జిల్లా. ఏపీ. మా ఇంటి రిజిష్టర్ డాక్యుమెంటు నెం. **1/2004, 28-10-2004** మా ఇంటి నుండి బద్వేలు నాలుగు రోడ్ల కూడలి వద్దకు వెళ్తుండగా డాక్యుమెంట్లు పోయినవి. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలుపగలరు.

## మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలి

**ఆవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు మాధవీ లత**



బద్వేలు అర్బన్, మార్చి 07 ప్రభాతవార్త :

నేటి సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందున్నారని ఆవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు సముద్రాల మాధవీ లత, సెక్రటరి పెసల శ్రీవాణి, ట్రెజరర్ దరిశా సౌజన్య, స్పీకర్ స్వర్ణలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆవోపా మహిళా విభాగ్ కమిటీ ఆధ్వర్యంలో పలువురు చిన్నారులకు, మహిళలకు క్విజ్, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో గైనకాలజిస్ట్ డా॥ సముద్రాల పవిత్ర, పోస్టల్ డిపార్ట్‌మెంట్ చాటకొండు పద్మావతి, టీచర్స్ భాగ్యలక్ష్మీ, సత్యవరలక్ష్మీ, ఎం.వి.వి.కుమారి, శశికల మరియు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, ఆర్యవైశ్య స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవితో పాటు పలువురు మహిళల సేవలను గుర్తించి వారిని శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



పెండ్లిమర్రి, మార్చి 7, ప్రభాతవార్త:

మండలంలోని నందిమండలం గ్రామానికి చెందిన ఖాదర్‌వల్లీ(50) అనే వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు.. నందిమండలం గ్రామానికి చెందిన ఖాదర్‌వలీ కొండకు కట్టెల కోసం వెళ్లాడు. అయితే చుట్టుపక్కల పొలాలకు కరెంటు వేయడంతో గమనించని ఆయన తీగలను తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## బీపీ, చక్కెరవ్యాధి పట్ల అవగాహన అవసరం



వాల్మీకిపురం, మార్చి7ప్రభాతవార్తః

ప్రస్తుత పరిస్థితులలో సగం వయస్సు దగ్గరపడే ప్రజలు బీపీ, చక్కెర వ్యాధి పట్ల అవగాహన అవసరమని మండలంలోని నగిరిమడుగు పీహెచ్‌సీ మండల వైద్యాధికారులు కీర్తి, నయూమ్ అన్నారు. జన ఔషద దివాస్ పురస్కరించుకుని పట్టణంలోని గాంధీపేటలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ50 ఏళ్ల పైబడిన ప్రజలు బీపీ,చక్కెర వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని , వ్యాధులను మనం నివారించవచ్చునని ప్రతి ఒక్కరు నడక, వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివకుమారి, సిబ్బంది శ్రీనివాస్, చంద్రకళ, కష్ణకుమారి, స్థానికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం



వాల్మీకిపురం, మార్చి 7 ప్రభాతవార్తః

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఏపీ అద్భుతమైన అభివద్ధిని సాధిస్తుందని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రూ. 13లక్షలు కోట్లు పైగా పెట్టుబడులు రావడంతో పాటు సమ్మిట్ విజయవంతం కావడంను పురస్కరిం చుకుని మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో కార్యకర్తలు, నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే కేకు కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమ్మిట్‌లో పలు దేశాల నుంచి వచ్చిన ప్రభుత్వ అధికారులు, వ్యాపార దిగ్గజాలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఉన్న ఉత్పత్తి సామర్థ్యాలు పెట్టుబడి అవకాశాలను ఒకే చోట వివరించే అవకాశాన్ని ఏపీ కల్పించిందన్నారు. కార్యక్రమంలో సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి కేశవరెడ్డి, మైనారిటీ నాయకులు అబ్దుల్ కలీమ్, జడ్పీటీసీ మాజీ సభ్యులు శివానందరెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్లబాస్కర్, రాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



వాల్మీకిపురం, మార్చి 7 ప్రభాతవార్తః

మహిళలు తనను తాను రక్షించుకోవాలంటే సమాజంలో మహిళలకు ఉన్న చట్టాలు, హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్థానిక సీడీపీఓ భారతి అన్నారు. మంగళవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిధిగా హాజరై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో నడుచుకోవాలని గహహింస చట్టంపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. సమగ్ర బాలల సంరక్షణ పథకం గురించి మహిళలకు వివరించారు. ప్రతి మహిళా తన సొంత కాళ్లపై బ్రతకాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, సూపర్‌వైజర్‌లు రోహిణి కుమారి, విజయ్‌కుమారి, దుర్గా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారాయి స్వాధీనం- ఒకరు అరెస్టు



పీలేరు, మార్చి7 ప్రభాతవార్తః

స్థానిక ఎస్‌ఈబీ సీఐ గురుప్రసాద్‌కు అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని పీలేరు మోడల్ కాలనీలో దాడులు నిర్వహించగా శ్రీరాములు అతని వద్ద 25 సారాయి పాకెట్లు పరిమాణం కలిగినవి అనగా 2.5లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్టు చేసి కేసు నమోదుచేసి రిమాండుకు తరలించడం జరిగింది. ఈదాడిలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది హెచ్‌సీ యోగా నంద, పీసీలు సుధాకర్, లోకేష్, గంగామహేశ్వరి జయభానులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక రంగాలతో ఉద్యోగ అవకాశాలు : ఎమ్మెల్యే



మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :

విశాఖ పట్టణంలో మూడు రోజుల క్రితం జరిగిన పారిశ్రామిక వేత్తల సమా వేశంలో రాష్ట్రానికి రూ.13లక్షల కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆరులక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పారిశ్రామిక వేత్తలు ఒప్పందాలు కుదుర్చుకొన్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లోని సిఎస్ఐ కమ్యూనిటి హాలులో వైకాపా నాయకులు, వైస్‌ఛైర్మెన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలతో సమావేశం నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగ నివారణ కోసం దేశంలోని అనేక మంది పారిశ్రామిక వేత్తలను పిలిపించి పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకొన్నా రన్నారు. దేశంలోనే ప్రత్యాక గాంచిన పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికా రంలోకి వచ్చేందుకు ఎన్నో హామీలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చిన దాఖాలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా వైకాపా అభ్యర్థుని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకాచలపతి, నూర్‌అజాం పాల్గొన్నారు.

## పెట్టుబడులు వస్తుంటే ఓర్వలేక విమర్శలు

**– వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్**



కడప కార్పొరేషన్, మార్చి 7, ప్రభాతవార్త:

విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టు బడుల ప్రవాహం మొదలు కానుందని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. మంగళవారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశంలోనే పారిశ్రామిక దిగ్గజ కంపెనీలన్నీ ఈ సమ్మిట్‌లో పాల్గొని తమ సంస్థలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడం శుభ పరిణామమన్నారు. సమ్మిట్ విజయవంతంగా పూర్తి కావడంతో టీడీపీ నేతల్లో గుబులు మొదలైందన్నారు. చంద్రబాబునాయుడు ఐదేళ్ల పాటు సింగపూర్, స్విట్జ ర్లాండ్, జపాన్ వంటి దేశాలన్నీ తిరిగినా సాధించింది శూన్య మన్నారు. ముఖ్య మంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడికి వెళ్లకుండానే బడా పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి రప్పించారు. దేశవ్యాప్తంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ సంకల్పాన్ని మెచ్చు కుంటుంటే టీడీపీ నేతల నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా, పారిశ్రామికంగా, వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

## శ్రీశ్రీ లలితా పరమేశ్వరి అష్టమ వార్షికోత్సవం



కమలాపురం, మార్చి 7, ప్రభాతవార్త:

కమలాపురం సమీపంలోని పాగేరు నది ఒడ్డున వెలసిన శ్రీలలితా పరమేశ్వరి దేవి ఆలయ 8వ వార్షికోత్సవం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యే కంగా అలంకరించి విశేష పూజలు నిర్వహిం చారు. భారీగా తరలివచ్చిన భక్తుల నడుమ తిరుపతి నుంచి విచ్చేసిన వేద పండితులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కమనీయంగా శ్రీలక్ష్మీ నృశింహుని కళ్యాణం



కమలాపురం, మార్చి 7, ప్రభాతవార్త:

కమలాపురం నియోజకవర్గం మాచిరెడ్డిపల్లెలో వెలసిన శ్రీశ్రీ లక్ష్మీ నృ శింహ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి చతు: స్థానార్చన, లక్ష్మీనృసింహ మూలమంత్ర గాయత్రీ, అనుష్టుప్ మంత్ర శతాక్షర, సర్వ రక్షాకర నృసింహ మంత్ర హోమాలు, మహావ్యాహృతి హోమం, ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు లక్ష్మీ నరసింహ స్వామి వారి మహా పూర్ణాహుతి, అషభృదం, విశేషారాధన, శాత్తుమొర శాస్త్రోంగా వేద పండితులు నిర్వహించారు. చెక్క భజన పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతిగా రూ.15వేలు, రూ.10వేలు, రూ.5 వేలు ప్రదానం చేశారు. అల్లెంగుండు పోటీలు నిర్వహించి విజేతలకు వరుసగా రూ.2500, రూ. 1500, రూ.1000 అందజేశారు. పాలపండ్ల వృషభాలకు రాతి దూలం పోటీలు నిర్వహించి విజేతలకు వరుసగా రూ.30 వేలు, రూ.25 వేలు, రూ. 20వేలు, రూ.10వేలు, రూ.8వేలు, రూ.5వేలు అందజేశారు. పాత కేటగిరికి చెందిన వృషభరాజములకు వరుసగా రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ. 15వేలు, రూ.10వేలు, రూ.5వేలు అందజేశారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ కళాకారులతో గొప్ప పాట కచేరి నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు విరివిగా పాల్గొని తిలకించారు.

**కళ్యాణ మహోత్సవం**

ఉదయం 11.20 గంటలకు అంగరం వైభవంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణోత్సవం వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పుత్తా నరసింహారెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## అర్హులకు భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలి



కమలాపురం, మార్చి 7, ప్రభాతవార్త:

అసైన్మెంట్ సమావేశాలు నడపకుండా ఇష్టారాజ్యంగా అక్రమ పద్ధతుల్లో భూమి పట్టాలిస్తున్న రెవెన్యూ తహసీల్దార్లు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములు కూలగొడుతున్న కబ్జాదారులు చోద్యం చూస్తున్నా రెవెన్యూ అధికారులు 8వ విడత భూ పంపిణీ కార్యక్రమం చేపట్టకపోతే ఉద్యమం తప్పదని సీపీఐ కమలా పురం ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్, మండల కార్యదర్శి నాగేశ్వర రావు హెచ్చరించారు. జిల్లాలో అర్హులైన పేదలకు 8వ విడత భూ పంపిణీ కార్య క్రమం ద్వారా భూ పట్టాలు పంపిణీ చేయాలని అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు కాపాడి పేదలకు ఇవ్వాలని అసైన్‌మెంట్ కమిటీతో సంబంధం లేకుండా ఆన్‌లైన్ చేస్తూ పట్టాలు పంపిణీ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో కమలాపురం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించి అర్హులైన పేదలకు రెండెకరాల భూమిని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీడీకేఎస్ నాయకులు గంగయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

## వైభవంగా ఉరుసు ఉత్సవాలు



దువ్వూరు, మార్చి 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో వెలసిన శ్రీ జమాల్ వలీ ఉరుసు ఉత్సవాలు మంగళవారం వైభవంగా మొదలయ్యాయి. ఉరుసు సందర్భంగా జమా లయ్య స్వామి దర్గాను విద్యుత్తు దీపాలతో, వివిధ రకాల పూలతో అలంకరిం చారు. గ్రామంలో బంధువుల సందడి ఎక్కువైంది. కర్నూలు, కడప, అన్న మయ్య, కర్ణాటకలోని కొద్ది ప్రాంతాల నుంచి జమాలయ్య భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. ఉరుసు సందర్భంగా మంగళవారం గంధం కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఉరుసు కార్యక్రమం ఉంటుందని జీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎద్దులకు బండలాగుడు పోటీలు మంగళవారం జడ్పీటీసీ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు జరుగుతాయన్నారు. బుధవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలుఏర్పాటు చేశారు. రూరల్ సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆశాలకు అవగాహన సదస్సు



కేవి.పల్లె, మార్చి7 ప్రభాతవార్తః

స్థానిక మండలంలోని గ్యారం పల్లె పీహెచ్‌సీలోని నియమిత వైద్యాధికారులు పావని గౌరీ, ఉద య్ కిరణ్, ఆర్‌పీ రెడ్డెమ్మ, శ్యామల ఆధ్వర్యంలో టీబీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. డాక్టర్ ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య పరిధిలో గల టీ.బీ చేత బాధించబడుతున్న అన్ని కేసులను దత్త త తీసుకుని వారికి వ్యాధిపై అవగాహన కల్పించి నియంత్రణ చర్యలు గురించి వివరించి సకాలంలో తగిన మందులను వాడాలని సకాలంలో వైద్య పరీక్షలకు వెళ్లాలని సూచించి, వ్యాధి గ్రస్తులం దరికి పౌష్టికాహారం అందించడం జరిగిందని పేర్కొన్నారు. అశాలకు అవగాహన సదస్సును నిర్వహించామని తెలిపారు, జీ.ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ గ్యారంపల్లె పీహెచ్‌సీ పరిధి గ్రామాలలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలుకు లార్వా సర్వే గురించి, హౌస్‌టు హౌస్ సర్వే చేయాలని ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే పూడ్చివేయాలని ఇలాంటి మొదలైన కార్యక్రమాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, సబ్ యూనిట్ ఆఫీసర్ రామలింగారెడ్డి, రేఖా నాయక్, ఆరోగ్య కార్యకర్తలు, గంగాధర్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలను బ్యాంకులకు తాకట్టు పెట్టిన జగన్



కడప వైద్యవిభాగం, మార్చి 7, ప్రభాతవార్త:

జగన్‌మోహన్‌రెడ్డి నాడు పాదయాత్రలో ఒక్క అవకాశం ఇవ్వండి అని దీన స్థితిలో అడగడం వల్ల తండ్రిని పోగొట్టుకున్న బిడ్డ అనే ఉద్దేశంతో పరోక్షంగా ప్రత్యక్షంగా ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్ర ప్రజలను బ్యాంకులకు తాకట్టు పెట్టి నిత్యావసర వస్తువులను పేదవాడు కొనలేని పరిస్థితికి తెచ్చి ప్రజలను మోసగిం చాడని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆమూరి బాలదాసు తీవ్రంగా మండిపడ్డారు. నగరంలోని రెహమాన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెదేపా పట్ల ప్రజల్లో విపరీతమైన సానుభూతి పెరుగుతుందని చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్రానికి అవసరమని ప్రజలు గ్రహించా రన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని ఆయన గెలుపును ఊహించి ముందుగానే అక్రమమార్గాలకు పాల్పడుతూ తన అభ్యర్థి గెలిపించేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారని బాలదాసు తెలిపారు. సమావేశంలో తెదేపా నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి రియాజ్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



కడప వైద్యవిభాగం, మార్చి 7, ప్రభాతవార్త:

మహిళలు తల్లిగా, భార్యగా, అక్కగా, చెల్లిగా ఎన్నో సేవలు అందిస్తున్నారని మహిళలను గౌరవించడం మన సంప్రదాయ మని ఏపీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మల్లెం విజయభాస్కర్ అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఎంఎం హాస్పిటల్ కంటి వైద్యశాలలో నర్సులుగా సేవలందిస్తున్న అయ్యవారమ్మ, సుధాలను ఘనంగా సత్కరించారు. ఆ సందర్భంగా కంటి వైద్యులు డా.ఎస్.ఎం.ఆసీఫ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆయన అన్నారు. మహిళలు తమకు నచ్చిన వృత్తుల్లో డాక్టర్ గాను, కలెక్టర్ గాను, పోలీసు అధికారి గాను, సేవలందించ డానికి తమ వంతుకు ముందుకు నడవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాయల్ కరీ ముల్లా, సౌమ్య, అయేషా, ప్రియా, విద్య, సునీత పాల్గొన్నారు.

## కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, మార్చి 7, ప్రభాతవార్త:

ఇంటర్ మొదటి, రెండవ పరీక్షల ప్రారంభం నేపథ్యంలో విద్యార్థులకు పూర్తి ఫీజు చెల్లిస్తే హాల్ టికెట్లు ఇస్తామని హుకుం జారీ చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న డిమాండ్ చేశారు. నగరంలోని బాలాజీ నగర్‌లో కార్యాలయంలో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఇంటర్ పరీక్షలు ఇంటర్ అధికారులు నిర్వహిస్తున్నారని విద్యార్థులకు నగరంతో పాటు రాయచోటి, రైల్వే కోడూరు, బద్వేలు, రాజంపేట, పులివెందుల ప్రాంతాల్లో కార్పొరేట్, ప్రైవేట్ జూని యర్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కడితేనే హాల్‌టికెట్స్ ఇస్తామని హుకుం జారీ చేస్తున్నారు. విద్యార్థులకు అందరికీ హాల్‌టికెట్లు అందేటట్లు ఇంటర్ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ అన్న మయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, సాయి చరణ్ పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో హోళీ సంబరాలు

బద్వేలు, మార్చి 7, ప్రభాతవార్త:



స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు హోళీ సంబరాలు అంబరాన్నంటాయి. హోళీ పండగను పాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు జరుపుకుంటారని ప్రకృతిలో సంభవించే మార్పులకు అనుగుణంగా వసంత రుతువు ప్రారంభానికి ముందు ఈ హోళీ పండగను అత్యంత వైభవంగా భారతదేశంలో అనేక ప్రాంతాల్లో జరుపుకుంటారని పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజీఎం రామమోహన్‌రెడ్డి మంగళవారం విద్యార్థులను ఉద్దేశించి పండగ విశిష్టను తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ కిశోర్ మాట్లాడుతూ హిరణ్య కశికుని చెల్లెలు హోళిక మరణానంతరం హోళీ పండగ చేసుకుంటూ పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ఒకరినొకరు రంగులు, రంగు నీళ్లను చల్లుకుంటూ ఆనందంతో గడుపుతారన్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు రంగులు పూసుకుంటూ హోళీ పండగ పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రామమోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ కిశోర్, అకడమిక్ డీన్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రఘురామిరెడ్డి, పావనీ, లలిత, రాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పౌర సరఫరాల శాఖ గోదాంను తనిఖీ



లక్కిరెడ్డిపల్లె, మార్చి 7, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ గోదామును కడప జోనల్ మేనే జర్ బి.బాలకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. చౌక దుకాణాలకు సరఫరా చేసే బియ్యాన్ని, చక్కెర, కందిపప్పు నిల్వల దస్త్రాలు తనిఖీ చేశారు. ప్రతి చౌక దుకాణానికి బియ్యంను తూకాలు వేసి సరిగ్గా ఇవ్వాలని సూచించారు. ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం కింద పోర్టీఫైడ్ బియ్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. ప్రతి నెలా రికార్డులు రీకన్సిలేషన్ తప్పకుండా చేయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీనివాసులు, గోదాం ఇన్‌ఛార్జి మల్లికార్జునబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధనలుండాలి



కడప ఏడురోడ్లు, మార్చి 7, ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యను ఇష్టపడి చదవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థ మయ్యేలా బోధించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ బాల స్వామిరెడ్డి అన్నారు. మంగళవారం మరియాపురం ఎస్‌బీ కాలనీ సమీపంలోని పీస్ స్కూలును సంద ర్శించారు. పిల్లలను విద్యా బోధనల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఇష్టపడి చదివితే కష్టం ఉందని, క్రమశిక్షణ మెలిగి పీస్ స్కూలు తల్లిదండ్రుల ప్రతిష్టను పెంచాలన్నారు. కార్యక్రమంలో పీస్ స్కూలు కరస్పాండెంట్ సయ్యద్ గౌస్‌పీర్, విగ్యార్తులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరామాలయంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

కమలాపురం, మార్చి 7, ప్రభాతవార్త:

పట్టణంలోని సొసైటీ కాలనీ రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీశ్రీ కోదండ రామాలయంలో ప్రతి బుధవారం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు విశ్రాంత ఉద్యోగి సి.హెచ్.గంగయ్య(కడప)తో పలు అంశాలపై ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు, యువకులు, ఉత్సాహవంతులు, పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## ప్రారంభమైన పుష్పగిరి గిరి ప్రదక్షిణ



ఖాజీపేట మార్చి 7, ప్రభాతవార్త

గిరి ప్రదక్షిణ అనగానే మనకు సాధారణంగా అరుణాచలం గుర్తుకు వస్తుంది సరిగ్గా అలాంటి కార్య క్రమమే పుష్పగిరిలో నిర్వహించాలని మార్చి 1 వతేది నాడు పుష్పగిరి పీఠాధి పతి ముహూర్తం పెట్టి కార్యక్రమాన్ని ప్రారంభోచించారు. 60 సంవత్సరాల తర్వాత పున్నమి తిరిగి ప్రారంభమైన పుష్పగిరిలో గిరి ప్రదక్షిణ కోసం భక్తులు దూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ఉదయాన్నే పుష్పగిరి కొండకు చేరుకొని అక్కడ నుండి గిరి ప్రదక్షిణలు మొదలు పెట్టారు. దారి వెంబడి దాతలు మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు భక్తులకు పంచి పెట్టారు అరుణాచలం తరహాలోనే పుష్పగిరిలో కూడా ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేస్తామని గిరి ప్రదక్షిణ చేస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని భక్తులు కోరారు.

## మహిళలు ఇష్టమైన రంగంలో రాణించాలి

**అసిస్టెంట్ ఎస్‌పి ప్రేరణకుమార్**



ప్రొద్దుటూరు మార్చి 7, ప్రభాతవార్త

సమాజంలో మహిళలకు ఏదైతే ఇష్టమో అదే రంగంలోనే శ్రద్ద పెట్టి రాణించాలని ప్రొద్దుటూరు అసిస్టెంట్ ఎస్పీ ప్రేరణ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షులు శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ముందస్తుగా నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ లనుద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి సమస్య ఎదురైనా ప్రభుత్వం అన్ని రకాలుగా రక్షణ కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రొద్దు టూరు సబ్ డివిజన్ లో ఎలాంటి సమస్య ఎదురైన నేరుగా తనను కలిసి ఫిర్యాదు చేయవచ్చని లేదా దిశా యాప్ ద్వారా సమాచారం అందించవచ్చు లేదా నేరుగా దగ్గరలోనే పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వవచ్చన్నారు. ఆప్కాబ్ ఛైర్పర్సన్ మల్లెల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మహిళలు తలుచుకుంటే సాధించలేనిది లేదని ఎందరో నిరూపించాలని తెలిపారు వారిని పూర్తిగా తీసుకొని మనమంతా సమాజానికి మంచి జరిగేలా కృషి చేయాలన్నారు పద్మశాలియా రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ జింకా విజయలక్ష్మి, టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు చిప్పగిరి ప్రసాద్, బ్రహ్మకుమారి హేమలత, సంస్థ అధ్యక్షురాలు కళావతమ్మ మాట్లాడారు. అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన మహిళలకు ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ పర్విన్, వికసిత ఫౌండేషన్ డైరెక్టర్ శూలం శివప్రసాద్ వివేకానంద ఫౌండేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఫౌండేషన్ సభ్యులు రవి ప్రసాద్ భారతి మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## అన్నదానం నిర్వహించడం అభినందనీయం : సిఐ



ప్రొద్దుటూరు మార్చి 7, ప్రభాతవార్త

పట్టణంలోని అమ్మ నాన్న మదర్ తెరిసా షబ్బీర్ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఒకటవ పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో 400 మందికి ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయక మన్నారు. ఆశ్రమ అధ్యక్షుడు హిదాయత్ స్ఫూర్తిగా తీసుకొని సేవ కార్య క్ర మాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో ఆశ్రమ అధ్యక్షుడు హిదాయత్, కార్యదర్శి ఫక్రుద్దీన్, 23వ వార్డు కౌన్సిలర్ వడ్ల ఖలీలుల్లా, కరీముల్లా, వేంపల్లి గౌస్, నూరి, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు మార్చి 7, ప్రభాతవార్త

పట్టణంలో కొన్ని నెలలుగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి చిన్నమ్మ తల్లి దేవాలయం సమీపంలో మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్య క్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ప్రసాద కార్య క్రమాన్ని కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రయా ణికులు నిరాశ్రయులు పాదచారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చౌడం రవి, చల్లా రవిశంకర్ యాదవ్, శ్రీనివాసులు, శ్రీనివాసులు యాదవ్, నాగప్రసాద్, చింతల రాఘవేంద్ర యాదవ్, రమణ, శివప్రసాద్, శంకర్, వెంకటసుబ్బయ్య, హరీష్, మధుసూదన్ రెడ్డి, ఆరేటిపల్లె హేమంత్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కడప వైద్యవిభాగం, మార్చి 7, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ సెల్ – ఎస్ఆర్ఐటీ ఆధ్వర్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ముఖ్య అతిథిగా శారద (సూపరింటెండెంట్ ఇంజినీర్ టీజీపీ సర్కిల్, కడప) డా.వి.చైతన్యరెడ్డి ఎంబీబీఎస్ (ఎండీ రేడియాలజీ), బి.శ్వేతరెడ్డి, డా.హరి ప్రియారెడ్డి (మెడినోవా హాస్పిటల్, ప్రొద్దుటూరు) ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశ ప్రగతి నిర్మాణానికి మహిళలే మూల స్తంభా లన్నారు. శారద మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యం కలిగి ఉండి ఒక ప్రణాళిక ప్రకారం తనకు తాను ఒక పరిధి ఏర్పరచుకొని దైనందిన జీవితంలో యోగా చేసుకుంటూ ఆర్య మహిళల జీవిత చరిత్రను పఠనం చేయాలన్నారు. డా.వి.చైతన్యరెడ్డి మాట్లా డుతూ మహిళ జీవితంలో ఏదైనా సాధించగలదన్నారు. శ్వేతరెడ్డి మాట్లాడుతూ హూమన్ కంప్యూటర్ శకుంతలదేవిని ఆదర్శంగా తీసుకొని చదువు మీద దృష్టి పెట్టాలన్నారు. డా.హరిప్రియ మాట్లాడుతూ ఆడపిల్లలను గర్భంలోనే చంపేయడం దారుణమన్నారు. అనంతరం ఎంబీఏ హెచ్ఓడీ షహనాబి మాట్లాడుతూ కార్యక్రమంలో ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, ఏవో జగదీష్‌రెడ్డి, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

## శానిటరీ సెక్రటరీ సేవలు అభినందనీయం



కడప ఏడురోడ్లు, మార్చి 7, ప్రభాతవార్త:

స్థానిక 34వ డివిజన్ సచివాలయం–2లో శానిటరీ సెక్రటరీగా నరేంద్ర అందించిన సేవలు అభినందనీయమని కార్పొరేటర్ అలీ అక్బర్ అన్నారు. మంగళవారం నరేంద్ర 30వ డివిజన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అలీ అక్బర్ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ పర్వంలో బదిలీలు సహజమన్నారు. డివిజన్ పరిధిలో శానిటరీ సెక్రటరీగా గత కొన్ని ఏళ్ల నుంచి సేవలు అందిస్తున్న నరేంద్ర డివిజన్ నుంచి 30వ డివిజన్‌కు బదిలీ కావడం బాధగా ఉన్నా తప్పదన్నారు. అనంతరం అలీ అక్బర్ సచివాలయం సిబ్బందితో పాటు వాలంటీర్లు, డివిజన్ ప్రజలు ఘనంగా సన్మానించి సత్కరించి సాగనంపారు.

